


# కరపత్రం

SINCE 2014

గురువారం డిసెంబర్ 5 2024 | సంపుటి :0 | సంచిక : 57 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4


## తెలుగు రాష్ట్రాల్లో స్వల్ప భూ ప్రకంపనలు.. ఇళ్ల నుంచి బయటకు ప్రజల పరుగులు

**7.27 గంటలకు స్వల్పంగా కంపించిన భూమి**

# వణికిన గద్దెలు

**తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి.**


**కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది.**



తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి. ... 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0గా నమోదైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్-ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు వెల్లడించారు. భూకంప కేంద్రం నుంచి 225 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది.

ఏపీలోని విజయవాడ, విశాఖపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. తెలంగాణలో హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్, జనగామ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి. హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండ, భూపాలపల్లితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం, చర్ల, చింతకాని, నాగులవంచ, ఇల్లెందు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ఏటూరు నాగారం మండలం శంకరాజుపల్లెలో ఓ ఇంటి గోడ కూలింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు.



2లో

## నంబర్ 2 పర్మినెంట్.. నంబర్ 1 పొజిషన్ మాత్రమే మారుతుండేది: సీఎం రేవంత్



హైదరాబాద్: దివంగత మాజీ సీఎం కొణిజేటి రోశయ్య నిబద్ధత, సమర్థత వల్లే తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఆవిష్కృతమైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రూ.16వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో రాష్ట్రం ఏర్పాటైందని గుర్తుచేశారు. రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా నగరంలోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. రోశయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సీఎం మాట్లాడారు.

"నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రోశయ్య నన్ను తన ఛాంబర్‌కు పిలిపించుకుని విలువైన సూచనలు చేశారు. బాగా మాట్లాడుతున్నావు.. మరింత అధ్యయనం చేసి సభకు రావాలని చెప్పారు. ప్రతిపక్షం తప్పక ప్రశ్నించాలి.. పాలకపక్షం ఆ సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు మేలు కలిగేలా అధికార పక్షాన్ని నిలదీయాలని చెప్పారు. రోశయ్య తమిళనాడు గవర్నర్‌గా ఎలాంటి వివాదాలు లేకుండా పనిచేశారు. ఆయన పట్టుదల, మాటల్లో చతురత ఎంతో ముఖ్యమైనవి. పాలకపక్షంలో ఉంటే ప్రతిపక్షాలను.. ప్రతిపక్షంలో ఉంటే సీఎంగా ఉన్న వ్యక్తిని ఇరుకున పెట్టే విధానాన్ని ఆయన నుంచి మనం నేర్చుకోవాల్సిన అవసరముంది.

అలాంటి నేత లేకపోవడం లోటే..

కాంగ్రెస్ పార్టీలో ఎంతోమంది సీఎంలుగా పనిచేశారు. మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, భవనం వెంకట్రామ్, అంజయ్య, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి.. ఇలాంటి వారంతా ప్రశాంతంగా ప్రభుత్వాన్ని నడిపించేందుకు కారణం రోశయ్య. సమస్యలను పరిష్కరించేందుకు వారికి కుడి భుజంలా ఆయన వ్యవహరించేవారు. అందుకే అప్పట్లో ఎవరు ముఖ్యమంత్రులుగా ఉన్నా నంబర్ 2 పొజిషన్ పర్మినెంట్. నంబర్ 1 పొజిషన్ మాత్రమే మారుతుండేది. ఎవరు సీఎం అయినా.. నంబర్ 2లో రోశయ్యే ఉండాలని కోరుకునేవారు.

2లో

## అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు..




- అప్పుల లెక్కలు కాదు.. హామీల లెక్కలు చెప్పు.. వడ్డీల ముచ్చట్లు కాదు..
- వాగ్దానాల ముచ్చట్లు చెప్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు.
- అప్పులపై కారుకూతలు కాదు.. దమ్ముంటే నీ అసమర్థ పాలనపై శ్వేతపత్రం విడుదల చేయ్ అని కేటీఆర్ డిమాండ్ చేశారు.
- తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు.

2లో

## ఇవి విజయోత్సవాలు కావు.. వికృత ఉత్సవాలు: కేంద్ర మంత్రి బండి సంజయ్

కాంగ్రెస్ పార్టీ దృష్టిలో.. పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం విజయం.. వారి చావులు ఉత్సవం అని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు.



2లో

## నాపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయండి..

**హైకోర్టులో హరీశ్‌రావు పిటిషన్**



పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరుతూ మాజీ మంత్రి, సిద్దిపేట భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

2లో

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్.. ప్రభుత్వంతో కీలక ఒప్పందం

హైదరాబాద్: డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందని, ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సైబర్ సమస్యలపై హైదరాబాద్ కేంద్రంగా పరిష్కారం లభిస్తుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో గూగుల్ ప్రతినిధులు భేటీ అయ్యారు. జీఎస్ఈసీ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ కంపెనీ కీలక ఒప్పందం చేసుకుంది.



2లో

## సంపాదకీయం

### కాంగ్రెస్‌కు జనబలం ఎప్పుడు లభించేను?

ఎన్ని గట్టి ప్రయత్నాలు చేసినా, ఎంత విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లినా భారతీయ జనతా పార్టీ విస్తృతి, ఉధృతిని ఎందుకు అడ్డుకోలేకపోతున్నాం? గెలిచిన రాష్ట్రాల్లోనే బీజేపీ మరీ మరీ ఎందుకు గెలుస్తోంది? గతంలో కంటే ఎక్కువ ఓట్లు ఎలా సాధిస్తోంది? అసలు ఎక్కడ పొరపాటు జరుగుతోంది? సమీప భవిష్యత్తులో కాంగ్రెస్ అధికారం చేజిక్కించుకోగలదా? అన్న ప్రశ్నలు గత వారం జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరైన ప్రతి ఒక్కరి మనసుల్లో మెదిలాయి. ఎవరి ముఖాల్లోనూ చిరునవ్వు ఏ కోశానా కనపడలేదు. వారు సాధారణ నేతలు కాదు. ఎన్నో యుద్ధాల్లో ఆరితేరినవారు. ఎంతో అనుభవం ఉన్నవారు. అయినా ఎంతగా తలలు బాదుకున్నా తమ వరుస ఓటములకు కారణాలేమిటో వారు నిర్దిష్టంగా చెప్పలేకపోయారు. నాలుగున్నర గంటల పాటు జరిగిన చర్చలో ఎంతసేపూ బీజేపీ మతపరమైన ఎజెండాను, మోదీ ఉపన్యాసాలను, ఈవీఎంలను నిందించినవారే ఎక్కువగా ఉన్నారు. కేవలం ఈవీఎంల వల్లే మనం ఓడిపోయామా? వేరే కారణాలు లేవా? అన్న ప్రశ్నలపై వర్కింగ్ కమిటీ సమావేశంలో పెద్దగా చర్చించినట్లు లేదు. చివరకు మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై మరో కమిటీని వేయాలని నిర్ణయించి చేతులు దులుపుకున్నారు. గతంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, హరియాణా ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ ఇలాంటి అంతర్గత కమిటీలను నియమించింది. ఆ కమిటీలు ఏమి చెప్పాయో, వాటి ఆధారంగా ఏ నిర్ణయాలు తీసుకున్నారో ఎవరికీ తెలియదు. అయినా కమిటీల వల్ల ఏమి జరుగుతుంది?

తెలుగుదేశం అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల హిందూస్తాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో బీజేపీ విజయ రహస్యం గురించి వెల్లడించారు : 'ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఎప్పుడూ ఎన్నికలకు తయారీగా ఉంటారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలకు కూడా ఆయన ఇప్పటికే సన్నాహాలు మొదలు పెట్టారు' అని చంద్రబాబు నవ్వుతూ అన్నారు. మహారాష్ట్రలో బీజేపీ ఘన విజయం సాధించిన రోజే నరేంద్రమోదీ బీజేపీ పార్టీ కార్యాలయానికి వచ్చి వేలాది కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. మోదీ, మోదీ అన్న నినాదాలు మిన్నంటుతుండగా 'హమ్ ఏక్ హై తో సేఫ్ హై' (మనం ఒకటిగా ఉంటే సురక్షితంగా ఉంటాం) అని మోదీ మరోసారి ప్రకటించారు. మహారాష్ట్ర ప్రయోగాన్ని దేశమంతటా అమలు చేసేందుకు బీజేపీ ఇప్పటి నుంచే సిద్ధమవుతోంది. 'మనం కనీసం ఒక ఏడాది ముందైనా ఎన్నికలకు సంసిద్ధం కావాలని అర్థం అవుతోంది' అని ఖర్గే వర్కింగ్ కమిటీ సమావేశంలో అన్నారు. మోదీ ఒక ఎన్నికల ఫలితాలు రాకముందే మరో ఎన్నికలకు సిద్ధమయి ఉంటారని కాంగ్రెస్ నేతలు ఇంకా గ్రహించలేదన్న విషయం స్పష్టమవుతోంది.

భారతీయ జనతా పార్టీ ఎజెండా, ప్రణాళికకు సంబంధించి ఎవరికీ పెద్ద అనుమానాల్లేవు. మతపరమైన భావోద్వేగాలు, దేశ భక్తిని రంగరిస్తూనే క్రింది స్థాయి నుంచి పార్టీని నిర్మించి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సమాయత్తమవుతూనే ఉంటుంది. ప్రత్యర్థి పార్టీలను బలహీనపరిచేందుకు వ్యూహాలను నిరంతరం అమలు చేస్తూనే ఉంటుంది. పార్టీకి చెందిన వివిధ అనుబంధ సంస్థలు, సంఘ్ పరివార్ సంస్థలు ఎప్పుడూ సమావేశాలను, సదస్సులను నిర్వహిస్తూ ప్రజలను తమకు అనుకూలంగా తిప్పుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాయి. అధికారంలో లేని రాష్ట్రాల్లో కూడా బీజేపీ, సంఘ్ పరివార్ సంస్థలు విస్తృతంగా పనిచేస్తుంటాయి. పోలింగ్ బూత్ స్థాయి నుంచి సూక్ష్మ వ్యూహాలు సిద్ధం చేస్తాయి. వీటన్నిటికి తోడు దేశంలో కనీవినీ ఎరుగని స్థాయిలో అభివృద్ధి జరుగుతోందని, ప్రపంచ దేశాల్లో భారత్ అగ్రరాజ్యంగా మారడం ఖాయమని వివిధ స్థాయిల్లో ఢంకా బజాయిస్తూనే ఉంటారు. వికసిత్ భారత్, స్వచ్ఛ భారత్ వంటి నినాదాలు మారుమ్రోగుతూనే ఉంటాయి. సరే, ఆ పార్టీకి నిధుల కొరత ఏ మాత్రం ఉండదు కదా.గెలిచిన రాష్ట్రాల్లో మళ్లీ గెలిచేందుకు, ప్రతిపక్షంగా మారిన రాష్ట్రంలో మళ్లీ అధికారం చేజిక్కించుకునేందుకు బీజేపీ కసిగా పనిచేస్తుంది. ఓడినా, గెలిచినా తమ ఓటు శాతం తగ్గకుండా చూసుకుంటుంది. అదే కాంగ్రెస్ వరుసగా ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయి కాని వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చిన సందర్భాలు ఇటీవలి కాలంలో లేవు. 2014లో కాంగ్రెస్ హరియాణాలో గెలిచినప్పటికీ 2019 నుంచి ఓడిపోతూనే వస్తోంది. పంజాబ్‌లో అయిదేళ్లు పాలించి ఆప్‌కు అధికారాన్ని అప్పగించింది. అదే బీజేపీ గుజరాత్, హరియాణాలో వరుసగా మూడుసార్లు గెలిస్తే, అస్సాం, త్రిపుర, గోవా, మణిపూర్, యూపీ, ఉత్తరాఖండ్, మేఘాలయ, నాగాలాండ్, సిక్కింలలో వరుసగా రెండుసార్లు గెలిచింది. అంటే కనీసం డజన్ రాష్ట్రాల్లో బీజేపీ మిత్రపక్షాలు ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమిస్తున్నాయన్నమాట. కాంగ్రెస్‌తో పోలిస్తే తృణమూల్ కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, జేఎంఎం వంటి ప్రాంతీయ పార్టీలు వరుస విజయాలు సాధించాయి. తెలుగుదేశం ఒకసారి ఓడినా మరోసారి వీరోచితంగా పోరాడి అధికారంలోకి రాగలిగింది. కాంగ్రెస్‌లో ఆ కసి ఎందుకు కనపడడం లేదు? అసలు దేశ అభివృద్ధి నమూనా విషయంలో కాంగ్రెస్ విధానాలకూ, బీజేపీ విధానాలకూ తేడా ఏమైనా ఉన్నదా? 'అదానీ, కులగణన, రాజ్యాంగాన్ని కాలరాయడం ప్రజా సమస్యలు కావా? వాటికి అనుకూలంగా ప్రజలు ఎందుకు స్పందించడం లేదు?' అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వర్కింగ్ కమిటీ సమావేశంలో ప్రశ్నించినట్లు తెలిసింది. అదానీని విమర్శించినంత మాత్రాన కాంగ్రెస్ కార్పొరేటీకరణను వ్యతిరేకిస్తుందని ఎవరైనా అనుకుంటారా?

# తెలుగు రాష్ట్రాల్లో స్వల్ప భూ ప్రకంపనలు..
# ఇళ్ల నుంచి బయటకు ప్రజల పరుగులు

మొదటిపేజీ తరువాయి

**ములుగు నుంచి 50కి.మీ దూరంలో..**

ములుగు నుంచి 50 కిలోమీటర్లు ఈశాన్యం వైపు ఏటూరు నాగారం భూకంప కేంద్రంలో రిక్టర్ స్కేల్ పై 5 తీవ్రతగా భూకంపం నమోదైందని వరంగల్ కాకతీయ వర్సిటీ జియాలజీ విభాగాధిపతి ఆర్. మల్లికార్జునరెడ్డి తెలిపారు. గతంలో 1969, 2018లో కొత్తగూడెం, భద్రాచలంలో భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించారు. భూ కంపాలకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాలు మూడో జోన్ కిందికి వస్తాయన్నారు.

ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రం..

భూ ప్రకంపనలు వచ్చిన మరికొన్ని ప్రాంతాలు..

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం, వేలేరుపాడు, కుక్కునూరు, బుట్టయగూడెం, టి.నరసాపురం మండలం బొర్రాంపాలెం, జంగారెడ్డిగూడెం పట్టణం



**పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్**

ఎన్టీఆర్ జిల్లా నందిగామ, గంపలగూడెం, అనుముల్లంక, తిరువూరు, పెనుగంచిప్రోలు

వరంగల్ జిల్లాలోని నర్సంపేట

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం, చెన్నారావుపేట మండల కేంద్రం

**50 ఏళ్ల తర్వాత ఆ తీవ్రతతో..**

1969లో భద్రాచలం పరిసరాల్లో దాదాపు ఇదే తీవ్రతతో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. సుమారు 50 ఏళ్ల తర్వాత నేడు ఆ తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని భూగర్భ శాస్త్రవేత్తలు చెప్పారు. భూమి పగుళ్లలో ఒత్తిడితో స్థానచలనం జరిగి ప్రకంపనలు వస్తుంటాయని తెలిపారు. హైదరాబాద్, భద్రాచలం, ఏటూరు నాగారం, ములుగు తదితర ప్రాంతాలు జోన్-3లో ఉన్నాయన్నారు. జోన్-5లో ఉన్న ఉత్తర భారతంలోని ప్రాంతాలతో పోలిస్తే మన దగ్గర తీవ్రత తక్కువగా ఉంటుందని చెప్పారు. ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

ఆగస్టులో మేడారం ప్రాంతంలో టోర్నడో తరహా గాలులకు కూలిన చెట్లు.. (పాతచిత్రం)

**ఆ ఘటనతో సంబంధముందా?**

మేడారంలో భూకంప కేంద్రం గుర్తించిన నేపథ్యంలో ఇటీవల జరిగిన ఓ ఘటనపై స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ ఏడాది ఆగస్టు 31న మేడారం ప్రాంతంలో భారీ వర్షంతో పాటు టోర్నడో తరహాలో బలమైన ఈదురు గాలులు వీచాయి. సుమారు 50వేల చెట్లు నేలకూలాయి. ఏటూరునాగారం నుంచి మేడారం మీదుగా తాడ్వాయి మండలం గోనెపల్లి వరకు దాదాపు 150 ఎకరాల విస్తీర్ణంలో ఈ నష్టం జరిగింది. ఇప్పుడు అదే ప్రాంతంలో భూకంప కేంద్రాన్ని శాస్త్రవేత్తలు గుర్తించడంతో ఆ ఘటనతో దీనికి ఏమైనా సంబంధం ఉందా?అనే కోణంలో చర్చ జరుగుతోంది. అయితే వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులకు, భూ ప్రకంపనలకు సంబంధం లేదని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**40 కి.మీ లోతులో భూకంప కేంద్రం: అర్వింద్‌కుమార్**

తెలుగు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలపై తెలంగాణ విపత్తు నిర్వహణశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ వివరణ ఇచ్చారు. ములుగు జిల్లా మేడారం వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు చెప్పారు. భూమికి 40 కి.మీ లోతులో ప్రకంపనలు వచ్చాయన్నారు. భూకంప కేంద్రం ఎక్కువ లోతులో ఉన్నందున ప్రకంపనల తీవ్రత తక్కువగా ఉందని చెప్పారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు ఎలాంటి నష్టం జరగలేదన్నారు. అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉందని వివరించారు.

# ఇవి విజయోత్సవాలు కావు..
## వికృత ఉత్సవాలు: కేంద్ర మంత్రి బండి సంజయ్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీ దృష్టిలో.. పిల్లలకు పురుగుల అన్నం పెట్టడం విజయం.. వారి చావులు ఉత్సవం అని కేంద్రమంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఈమేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. "యువతకు ఉద్యోగాలివ్వకపోవడం.. వారికి సంకెళ్లేయడం, రైతులను మోసం చేయడం.. వారికి ఉరి తాళ్లేయడం, ఆడబిడ్డలను ఆగం చేయడం.. వారి కన్నీళ్లు చూడటం, ఇళ్లు ఇస్తామని మోసం చేయడం.. ఉన్న ఇళ్లు కూల్చడం, రుణమాఫీ చేస్తామని మాట తప్పడం.. అప్పులకు నోటీసులివ్వడం, ఏడాది అరాచక పాలన.. ప్రజల చావులు, గోసలు కాంగ్రెస్ విజయమా? ఉత్సవమా? ఇవి విజయోత్సవాలు కావు.. వికృత ఉత్సవాలు" అని బండి సంజయ్ పేర్కొన్నారు.

# నంబర్ 2 పర్మినెంట్..
## నంబర్ 1 పొజిషన్ మాత్రమే మారుతుండేది: సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ శాసనసభలో ఆయనలా వ్యూహాత్మకంగా సమస్యలను పరిష్కరించే నేత లేకపోవడం లోటుగా కనిపిస్తోంది.

ఆర్యవైశ్యులకు సముచిత ప్రాధాన్యం

ఏనాడూ సీఎం కావాలని రోశయ్య తాపత్రయ పడలేదు. సందర్భం వచ్చినప్పుడు ఆయన్ను సోనియాగాంధీ ముఖ్యమంత్రిని చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో ఎంపిక చేశారంటే పార్టీకి రోశయ్య పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం ఎలాంటిదో చెప్పొచ్చు. ఏనాడూ పదవులు కావాలని అధిష్ఠానాన్ని ఆయన కోరలేదు. హోదాలన్నీ వాటంతట అవే వచ్చాయి. రోశయ్యను అందరం స్ఫూర్తిగా తీసుకోవాలి. రాష్ట్రం ఆర్థికంగా రాణించాలంటే ఆర్యవైశ్యుల సహకారం అవసరం. వారి వ్యాపారాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అనుమతులు ఇచ్చే బాధ్యత తీసుకుంటా. పార్టీలోనూ సముచిత ప్రాధాన్యం కల్పిస్తాం.

హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం

రెండు తెలుగు రాష్ట్రాలు నాకు సమానమేనని రోశయ్య చెప్పారు. 50 ఏళ్ల క్రితమే హైదరాబాద్‌లోని అమీర్‌పేటలో ఇల్లు కట్టుకున్నట్లు తెలిపారు. నిఖార్సయిన హైదరాబాదీ రోశయ్య అని సంపూర్ణంగా విశ్వసిస్తున్నాను. ఆయనకు నగరంలో విగ్రహం లేకపోవడం లోటు. ఆర్యవైశ్య నేతలు మంచి ప్రాంతాన్ని ఎంపిక చేసి ప్రభుత్వానికి సూచన చేస్తే.. ఆర్అండ్‌బీ శాఖ ఆధ్వర్యంలో విగ్రహ నిర్మాణం చేపడతాం. నాలుగో వర్ధంతి నాటికి దాన్ని పూర్తిచేస్తాం" అని రేవంత్ తెలిపారు.

# నాపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయండి..

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని కోరుతూ మాజీ మంత్రి, సిద్దిపేట భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తన ఫోన్లను ట్యాప్ చేయించారని సిద్దిపేటకు చెందిన స్థిరాస్తి వ్యాపారి, కాంగ్రెస్ నేత గదగోని చక్రధర్‌గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరీశ్‌రావు, విశ్రాంత పోలీసు అధికారి రాధాకిషన్‌రావుపై పంజాగుట్ట ఠాణాలో 120(బీ), 386, 409, 506 ఆర్/డబ్ల్యూ 34ఐపీసీ, 66 ఐటీ యాక్ట్ ప్రకారం ఆదివారం కేసు నమోదైంది. ఎన్నికల సమయంలో హరీశ్‌రావు తన ఫోన్‌తోపాటు కుటుంబ సభ్యులకు చెందిన 20 ఫోన్లను ప్రణీత్‌రావు సహాయంతో ట్యాప్ చేశారని చక్రధర్‌గౌడ్ ఆరోపించారు. తాను అప్పట్లోనే పోలీసులకు



ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. న్యాయస్థానంలో రిట్ పిటిషన్ వేయగా... కోర్టు ఆదేశాలతోనే పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.

# అప్పుల లెక్కలు కాదు..
# హామీల లెక్కలు చెప్పు..



మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ : తెలంగాణలో ఏడాది పాలనలో రేవంత్ రెడ్డి లక్ష కోట్ల అప్పులు కొత్తగా చేశారు. రాష్ట్రం అధోగతి పాలైంది.. ప్రజలు తిప్పలపాలయ్యారు. రేవంత్ బ్రదర్సేమో కోట్లకు పడగలెత్తారు. రేవంత్ పాలన అంటే గుర్తుకొచ్చేది లక్ష కోట్ల అప్పులు, దారుణ ఘాతుకాలు, తప్పులు. ఈ ఏడాదిలో ఏం సాధించావు అంటే సమాధానం లేదు. ఆర్భాటం ,హడావుడి చేస్తున్నారు. ముఖ్యమంత్రి తన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మళ్లీ అప్పులు అంటూ తప్పుడు కూతలు కూస్తున్నాడు. అప్పుల మీద కాదు.. నీ తప్పుల మీద చర్చ జరగాలి. ఇవాళ సూటిగా అడుగుతున్నాం దమ్ముంటే సమాధానం చెప్పు. సీఎం పదవి చేపట్టిన తర్వాత ఆ పదవి స్థాయి దిగజార్చావు. నీ ప్రభుత్వంలో మీ బ్రదర్స్ బాగుపడ్డారు. వారికి లాభం జరిగింది. రాష్ట్రానికి వెయ్యి కోట్ల పెట్టుబడులు ఇచ్చే స్థాయికి అనుముల బ్రదర్స్ ఎదిగారని ప్రజలు అనుకుంటున్నారు. వచ్చే ఏడాది ఫోర్బ్స్ జాబితాలో రిచెస్ట్ బ్రదర్స్ ఎవరంటే అనుముల బ్రదర్స్ అని వస్తదమో.. అదానీని కూడా దాటేస్తారేమో అని ప్రజలు అనుకుంటున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

నీ ఏలుబడిలో రాష్ట్రానికి రాబడి తెచ్చే తెలివి లేదు. సంపద పెంచే సోయి లేదు. పాజిటివ్ పని చేసిన ముఖం లేదు. తెల్లారి లేస్తే కాకి కూతలు.. కేసీఆర్ మీద తిట్టు.. దేవుళ్ల మీద ఒట్లు.. ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచావు. రాష్ట్ర ప్రతిష్ట పెంచాల్సింది పోయి.. దివ్యంగా ఉన్న రాష్ట్రం దివాళా తీసిందని ఆరోపణలు చేసిన దివాళాకోరు సీఎంవి నీవు. కొత్త పరిశ్రమలు కాదు.. ఉన్న పరిశ్రమలు తరలిపోతున్నాయి. ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు తీరని అన్యాయం చేస్తున్నారు. ఇవాళ కొత్త స్లోగన్ పెట్టుకున్నాడు.. తెలంగాణ రైజింగ్ అని అంటున్నడు. అనుముల బ్రదర్స్ రైజింగ్ అని పెట్టుకోవాలి. తెలంగాణ మాత్రం ఫాలింగ్ అని చెప్పాలి. పన్నెండు పాలన మొత్తం అసత్యాలు, అటెన్షన్ డైవర్షన్ స్కీంలు తప్ప ఏం పీకారు. అబద్దాల కోరుగా తయారై మీడియా మేనేజ్‌మెంట్ చేస్తున్నావ్. ఆరు గ్యారెంటీల మీద చర్చ జరగొద్దని.. అప్పులు అంటూ కారుకూతలు కూస్తున్నావంటూ రేవంత్ రెడ్డిపై కేటీఆర్ మండిపడ్డారు.

## హైదరాబాద్‌లో గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్..
# ప్రభుత్వంతో కీలక ఒప్పందం

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆ సంస్థ సీఐవో రాయల్ హన్సెన్, అరిజిత్ సర్కార్, శ్రీనివాస్ రెడ్డికి.. సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ప్రముఖ ఐటీ కంపెనీలు ఇప్పటికే హైదరాబాద్‌లో ఉన్నాయని.. గూగుల్, మైక్రోసాఫ్ట్, యాపిల్, అమెజాన్, మెటా సంస్థలు ప్రధాన కార్యాలయాలను ఇక్కడ ఏర్పాటు చేశాయన్నారు. సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల వేల సంఖ్యలో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. గ్లోబల్ హబ్‌గా మారేందుకు హైదరాబాద్‌కు అన్ని అవకాశాలున్నాయని రాయల్ హన్సెన్ తెలిపారు. సైబర్, డిజిటల్ సెక్యూరిటీ, సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేయడానికి హైదరాబాద్ అనుకూల ప్రాంతమని ఆయన తెలిపారు.

## ఎటూ తేల్చని శిందే.. అజిత్ పవార్‌కు చురకలు

ముంబయి: మరికొన్ని గంటల్లో మహారాష్ట్రలో నూతన ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఈ క్రమంలోనే రాష్ట్ర ఆపద్ధర్మ సీఎం ఏక్‌నాథ్ శిందే , భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అజిత్ పవార్‌ను లక్ష్యంగా చేసుకుని శిందే కీలక వ్యాఖ్యలు చేశారు.

"గురువారం సాయంత్రం 5.30 గంటలకు ప్రధాని నరేంద్ర మోదీ సమక్షంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం జరగనుంది. ఎవరెవరు ప్రమాణ స్వీకారం చేస్తారో నేటి సాయంత్రానికి కొలిక్కి వస్తుంది. ఇటీవల ఏక్‌నాథ్ శిందేను కలిశాను. ప్రభుత్వంలో చేరాలనేది మహాయుతి ప్రతి కార్యకర్త కోరిక అని ఆయనకు తెలిపాను. ఆయన సానుకూలంగా స్పందిస్తారని పూర్తి నమ్మకంతో ఉన్నా" అని దేవేంద్ర ఫడణవీస్ పేర్కొన్నారు.

మీరు, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేస్తారా? అని దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో ఏక్‌నాథ్ శిందేను మీడియా ప్రశ్నించింది. దీనిపై శిందే స్పందిస్తూ.. దీనిపై నిర్ణయం కొలిక్కి రావాలంటే సాయంత్రం వరకు వేచి చేయాల్సిందేనని తెలిపారు. ఈ క్రమంలోనే అజిత్ పవార్ మాట్లాడుతూ.. తానైతే ప్రమాణ స్వీకారం చేస్తానని, శిందేకు సాయంత్రం వరకు తెలిసి వస్తుందోమోనని వ్యాఖ్యానించారు.

" మహారాష్ట్ర సీఎంగా దేవేంద్ర ఫడణవీస్ ఖరారు"

అజిత్ వ్యాఖ్యలపై స్పందించిన శిందే.. "అజిత్‌కు ఉదయం, సాయంత్రం పూట ప్రమాణ స్వీకారం చేసిన అనుభవం ఉంది" అంటూ చురకలు అంటించారు. ప్రస్తుతం ఇది రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాగా.. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన మహాయుతి కూటమి డిసెంబరు 5న ప్రభుత్వ ఏర్పాటు చేయనుంది. భాజపా సీనియర్ నేత దేవేంద్ర ఫడణవీస్‌కు సీఎం బాధ్యతలు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం డిసెంబర్ 5 2024

# తెలుగు రాష్ట్రాల్లో భూప్రకంపనలు కలకలం సృష్టించాయి........




**కరపత్రం ప్రతినిధి డిసెంబర్ 4..**
హైదరాబాద్, కరీంనగర్ హనుమకొండ, ఖమ్మం, కొత్తగూడెం, మణుగూరు, గోదావరి ఖని, భూపాలపల్లి, చర్ల, చింతకాని, భద్రాచలం, విజయవాడ, జగ్గయ్యపేట, తిరువూరు, గంపలగూడెం పరిసర గ్రామాల్లో పలు సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయంతో ఇళ్లు, అపార్ట్మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మీ ప్రాంతంలోనూ భూమి కంపించిందా?

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.



**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 7, 8 తేదీలలో గ్రామస్థాయి, 9, 10 ,11 తేదీలలో మండల స్థాయి క్రీడా పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈనెల 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ విగ్నేశ్వర్, మండల విద్యాధికారి యాదగిరి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య తదితరులు పాల్గొన్నారు

## ప్రజాదర్బర్ కు తరలి వెళ్లిన కౌలు రైతులు.....





**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట డిసెంబర్ 4.....**
హైదరాబాద్ ఇందిర పార్క దగ్గర సంయుక్త కిసాన్ మోర్చ ఆద్వర్యం లో నిర్వహిస్తున్న కౌలు రైతుల ప్రజా దర్భర్ కు హాజరు అయినారు. జమ్మికుంట మండలం నుండి పాపక్కపల్లి గ్రామము నుండి 10 మంది పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామము నుండి 10 మంది కౌలు రైతులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అదికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిన కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదు. దాన్ని నిరసిస్తూ ఇందిరా పార్క వద్ద ప్రజాదర్భర్, దర్నా లో పాల్గొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా లో బాగస్వామ్య సంస్థ రైతు స్వరాజ్య వేదిక ఆద్వర్యంలో ఈ ప్రాంత కౌలు రైతులు పాల్గొన్నారు.
కౌలు రైతుల కొఆర్డినేషన్ కమ్మిటి ముక్కఐలయ్య,సామ్రాజ్యం,కన్నూరి సదానందం,రాచపల్లి సమ్మయ్య , రామకృష్ణ, కౌలు రైతులు పాపక్కపల్లి నుండి సకర్మ వెంకటేష్,శుద్దుల రమేష్ ,మెరగు శ్రీనివాస్,గట్టయ్య ,మహేష్,అంజి, ఐలయ్య, మధుకర్, సిరిసేడు నుండి,కొత్తపల్లి మొగిలి, రుద్ర రాములు, మహంకాళి సంపత్ , మహంకాళి రాజయ్య,కొమురయ్య, మల్లయ్య,అలెటి రమేష్ , నాగంపేట్ నుండి కుమారస్వామి, మొగిలి పాల్గొన్నారు.

## వ్యాపార రంగంలో యువకులకు మంచి గుర్తింపు

**- ఐశ్వర్య బియ్యం దుకాణం ప్రారంభోత్సవంలో పాల్గొన్న**
**- జి.లిసురేందర్ ముదిరాజ్**
**- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ల ఫోరం అధికార ప్రతినిధి.**

**కరపత్రం దినపత్రిక మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి.**
మేడ్చల్ మండలం గౌడవల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ పయ్యల కుమార్ యాదవ్ మేడ్చల్ పట్టణంలో ఐశ్వర్య బియ్యం మరియు నిత్యావసరాల బ్రాండ్ సంబంధించి బ్రాంచ్ ను ఈరోజు పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమానికి గౌడవల్లి మాజీ సర్పంచ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జి సురేందర్ ముదిరాజ్ పూజ కార్యక్రమంలో పాల్గొని కుమార్ యాదవ్ కి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



# మల్లాపూర్ మండలం లో వరుస దొంగల అరెస్ట్

**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజక వర్గం**




గత నవంబర్ నెల నుండి మల్లాపూర్ మండలంలో వరుసగా దొంగతనాలు చేసిన ముగ్గురిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు.మెటుపల్లి సర్కిల్ కార్యాలయంలో సిఐ శ్రీ నిరంజన్ రెడ్డి,మల్లాపూర్ ఎస్ఐ శ్రీ కిరణ్ కుమార్ లు నిన్న బుధవారం పత్రికా సమావేశంలో వివరాలు వెల్లడించారు.మెటుపల్లి సర్కిల్ పరిధిలోని మల్లాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా దొంగతనాలు జరిగాయి.గత నవంబర్ నెల 16వ తేదీన రాత్రి మల్లాపూర్ మండల కేంద్రంలో రెండు షట్టర్లను పగులగొట్టి లోపల ఉన్న సుమారు 34 తులముల వెండి దొంగిలించబడింది.ఈ డిసెంబర్ నెల ఒకటవ తేదీన రాత్రి మల్లాపూర్ మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో బుక్కరాజేశం ఇంటిలో రాత్రి ఇంటి తాళమును పగలగొట్టి లోపలికి ప్రవేశించి ఇంటి లోపల ఉన్న బీరువాను పగులగొట్టి బీరువాలో ఉన్న పది వేల రూపాయల నగదు దొంగతనం చేసారు. అయ్యవారు తన ఇంటికి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్ళిన విషయాన్ని పసిగట్టి ఈ దొంగతనం చేసారు.మరియు నవంబర్ 28 2024 రోజు రాత్రి ముత్యంపేట గ్రామ శివారులోని వ్యవసాయ భూమిలో నిలిపి ఉంచిన ఒక హార్వెస్టర్ యొక్క పనిముట్లను,సామాన్లను దొంగిలించారు.ఇట్టి పరికరాల విలువ సుమారు 30 వేల రూపాయల విలువగా తేలింది.ఈ వరుస దొంగతనాల గురించి పరిశోధనలో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.పట్టుదలతో పోలీసుల శోధన జరుగుతున్న సమయంలో, లభించిన సమాచారం మేరకు నిన్న బుధవారం డిసెంబర్ 4వ తేదీ సాయంత్రం సమయమున మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ మరియు సిబ్బందితో కలిసి అనుమానాస్పద వ్యక్తుల వాహనాలను తనిఖీలు చేసారు.ముత్యంపేట వద్ద వాహనములు తనిఖీ చేయుచుండగా, ఒక బైక్ పై ముగ్గురు వ్యక్తులు ఒక సంచి పట్టుకొని రాగా వారిని ఆపి ఆ ముగ్గురి వద్ద తనిఖీ చేయగా ఒకరి వద్ద సంచిలో హార్వెస్టర్ కు సంబంధించిన పనిముట్లు లభించాయి.ురియు రెండవ వ్యక్తి వద్ద 7వేల రూపాయలు నగదు లభించింది.మూడో వ్యక్తి వద్ద ఒక పట్టగొలుసుల జత మరియు 3 వేల రూపాయల నగదు లభించింది.ఆ అనుమానితులను పోలీసుల విచారించగా ఒకరు తన పేరు గండ్ల మహిపాల్, రెండవ వ్యక్తి పేరు ఎర్రాల సాయికుమార్, మూడవ వ్యక్తి పేరు కర్రోళ్ల రాకేష్ అని తెలిపారు. వీరంతా తమది ముత్యంపేట అని తెలిపారు.విచారణలో మల్లాపూర్ లో, ముత్యంపేటలో మరియు చిట్టాపూర్ గ్రామంలో జరిగిన దొంగతనాలు తామే చేసినామని ఒప్పుకొన్నారు.అట్టి దొంగతనంలలో లభించిన సామాను అమ్మడానికి వెళుతున్నామని చెప్పారు.హార్వెస్టర్ యొక్క పనిముట్లను ఎక్కడైనా అమ్ముకొని కొద్ది రోజులపాటు ఎక్కడికైనా వెళ్లి పోదామని నిర్ణయించుకొని వచ్చుచుండగా పోలీసులు పట్టుకున్నారని ఆ వ్యక్తులు తెలుపారు.వారి వద్ద ఉన్న నగదును మరియు వెండిని మరియు హార్వెస్టర్ యొక్క పనిముట్లను స్వాధీనపరచుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించుచున్నామని సిఐ,ఎస్ఐ తెలిపారు. వారి వద్ద నగదు పదివేల రూపాయలు మరియు సుమారు 5000 రూపాయల విలువగల వెండి పట్టగొలుసులను మరియు 30 వేల రూపాయల హార్వెస్టర్ యొక్క పనిముట్లను కోర్టులో డిపాజిట్ చేస్తామని తెలిపారు.ఇట్టి సమావేశంలో సిఐ నిరంజన్ రెడ్డి, మల్లాపూర్ ఎస్సై కిరణ్ కుమార్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.ఈ ముగ్గురిలో ఇద్దరు మైనర్లు ఉన్నందున పత్రికా సమావేశంలో ప్రవేశ పెట్టలేదని సిఐ తెలిపారు.మండలంలో సంచలనంగా మారిన వరుస దొంగతనాల మిస్టరీ తొందరగా చేధించిన పోలీసుల కృషి అభినందనీయం అని అందరూ భావిస్తున్నారు.

# బిఆర్ఎస్ గురుకుల బాట



**- సంక్షేమ గురుకులాలు హాస్టల్లో విద్యార్థుల సమస్యల పరిశీలన**
**- విద్యార్థుల సమస్యలను బి.ఆర్.ఎస్ నాయకుల ద్వారా పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తాం**
**- బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పనల సతీష్**
**- బి ఆర్ ఎస్ వి నియోజకవర్గ అధ్యక్షులు చెన్న రెడ్డి**
**- బి.ఆర్.ఎస్ మండల నాయకులు గోకరి నిఖిల్ గౌడ్**

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**
భారతరాష్ట్ర సమితి గౌరవ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ బి. ఆర్. ఎస్. వి. రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాసయాదవ్ ఆదేశాలతో, ఈరోజు పటాన్ చెరువు నియోజకవర్గం జిన్నారం మండలకేంద్రం లో గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థులు సమస్యలు అడిగి తెలుసుకున్న బి.ఆర్.ఎస్. వి. రాష్ట్ర ఉప అధ్యక్షులు పనల సతీష్ బి.ఆర్.ఎస్.వి జిల్లా అధ్యక్షులు రాజేందర్ నాయక్, పత్రిక ముఖంగా మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకులాలు సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై పరిష్కార దిశగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి విద్యార్థుల సమస్య పరిష్కారం కోసం పోరాటం చేయడం కోసం సంక్షేమ హాస్టల్స్ గురుకులాలను పరిశీలన చేస్తున్నామని అన్నారు పలు సంక్షేమ హాస్టల్స్ గురుకులాలను పరిశీలన చేసి అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సమస్యలను అన్ని నివేదికను తయారుచేసి బి ఆర్ ఎస్ పార్టీ రథసారథి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కేటీఆర్ హరీష్ రావు దృష్టికి తీసుకుపోతామన్నారు ఈ కార్యక్రమంలో కమ్మెట చెన్నారెడ్డి, బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు పటాన్ చెరువు నియోజకవర్గం ఐలాపూర్ మాణిక్ యాదవ్,వరుణ్ ముదిరాజ్ జిన్నారం మండల్ అధ్యక్షులు రాము, గుమడిదల అధ్యక్షుల భీమ్ రావు సోషల్ మీడియా అధ్యక్షులు జిన్నారం ఫయాజ్ సోషల్ మీడియా ప్రెసిడెంట్ గుమ్మడిదల నిఖిల్ గౌడ్,అనిల్ కుమార్,నిఖిల్,నాని తదితరులు పాల్గొన్నారు

# జిన్నారం లో పదోన్నతులు పొంది బదిలీపై వెళ్తున్న కోర్టు కానిస్టేబుల్ లక్ష్మణ్ ను ఘనంగా సన్మానించిన ఎస్. ఐ నాగలక్ష్మి

**- కోర్టు కానిస్టేబుల్ లక్ష్మణ్ సేవలను కొనియాడిన ఎస్ఐ నాగలక్ష్మి కానిస్టేబుల్స్**
**- జిన్నారం పోలీస్ స్టేషన్లో కోర్టు కానిస్టేబుల్ గా సేవలను అందించిన నాకు సంతోషంగా ఉంది అన్న కానిస్టేబుల్ లక్ష్మణ్**







**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో2022 సంవత్సరాలు బాధ్యతలు చేపట్టి నా కొన్ని నాళ్ళకే హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొంది, కోర్ట్ కానిస్టేబుల్ గా కోర్టుకు పోలీస్ స్టేషన్ కి వారధిగా నిరంతరం అంకితభావంతో క్రమశిక్షణతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ పలు కేసుల కు సంబంధించిన కోర్టు వ్యవహారాల్లో కీలక పాత్ర పోషిస్తూ జిన్నారం పోలీస్ స్టేషన్ కు న్యాయస్థానంలో ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చి జిన్నారం పోలీస్ స్టేషన్ ద్వారా సేవలందించిన కోర్ట్ కానిస్టేబుల్ లక్ష్మణ్ సేవలను గుర్తు చేస్తూ జిన్నారం ఎస్సై నాగలక్ష్మి తోటి కానిస్టేబుల్స్ కొనియాడడం జరిగింది, ఎస్.ఐ. నాగలక్ష్మి, నూతన ట్రైనీ ఏఎస్ఐ లు హెడ్ కానిస్టేబుల్స్ కానిస్టేబుల్స్ కోర్టు కానిస్టేబుల్ లక్ష్మన్ ను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది,అనంతరం కోర్టు కానిస్టేబుల్ లక్షలు మాట్లాడుతూ జిన్నారం మండల కేంద్రంలో కానిస్టేబుల్ గా బాధ్యతలు చేపట్టి, బాధ్యతలు స్వీకరించి విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ కు నెల రోజుల్లో నే హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతులు పొందడం శుభపరిణామమని, జిన్నారం పోలీస్ స్టేషన్ నుండి కోర్టు కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కోర్టులో జిన్నారం పోలీస్ స్టేషన్ కు సంబంధించిన పలు కేసులను కోర్టు దృష్టికి తీసుకొచ్చి కేసు విచారణలో శక్తి వంచన లేకుండా పనిచేసి కోర్టులో పోలీస్ స్టేషన్లో పలువురి ప్రశంసలు పొందుతూ జిన్నారం పోలీస్ స్టేషన్ కు మంచి పేరు ప్రతిష్టలు తీసుకోవడంలో నాకు ఎంతో సంతోషంగా ఉందని, ఇటీవల ప్రభుత్వం ద్వారా నాకు హైదరాబాదులోని సైబరాబాద్ కమిషనరేట్ కు బదిలీపై వెళ్లడం నాకు ఎంతో సంతోషంగా ఉందని, కోర్టు కానిస్టేబుల్ గా విధి నిర్వహణలో నాకు సంపూర్ణ సహకారం అందించిన మా జిన్నారం సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎస్ ఐ నాగలక్ష్మి కి నాతోటి కానిస్టేబుల్స్ కి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో జిన్నారం ఎస్ ఐ నాగలక్ష్మి, నూతన ట్రైన్ ఎస్సైలు, ఏ ఎస్ ఐ, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## రేపు నర్సాపూర్ లో బాలమేళా కార్యక్రమం.

**కరపత్రం దినపత్రిక మెదక్ నర్సాపూర్.**
మెదక్ జిల్లానర్సాపూర్ ఈనెల 5వ తేదీన నర్సాపూర్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్స్ యాదవ ఫంక్షన్ హాల్ లో బాలమేళా నిర్వహించినున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ హేమ భార్గవి,సూపర్వైజర్ సరళ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన నరసాపూర్లో ఐసిడిఎస్ అంగన్వాడి ఆధ్వర్యంలో బాలమేళా నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎమ్మెల్యే



సునీత రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, డి డబ్ల్యు ఓ.. హాజరు కానున్నారు. మరియు రామాయంపేట సిడిపిఓ మరియు ఆర్డీవో మైపాల్ మరియు సైకాలజిస్ట్ మరియు లైఫ్ స్కిల్ ట్రైనర్ కొర్రపాటిసునీత మేడం గారు అధికారులు హాజరవుతున్నట్లు తెలిపారు.

# రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దగ్ధం

- యువకులను మోసం చేసి, ఉత్సవాలు జరుపుకుకోవడం సిగ్గుచేటు
- మట్ట పవన్ రెడ్డి బీజేవైఎం నాయకుడు



**కరపత్రం ఇల్లందకుంట డిసెంబర్ 4......**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందడం జరిగిందని, దీనికి నిరసనగా ఈరోజు బీజేవైఎం ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం నాయకుడు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి అనేకరకాల హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం జరిగిందని, ముఖ్యంగా విద్యార్థులకు 5 లక్షల రూపాయలు విద్య భరోసా కింద ఇస్తానని చెప్పడం జరిగిందని, సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా యువకులను తీవ్రంగా మోసం చేశాడని పవన్ రెడ్డి తీవ్రంగా దుయ్యబట్టాడు. ముఖ్యమంత్రి అనే విషయాన్ని మరిచి చిల్లర మల్లర మాటలతో రాష్ట్ర పరువు తీస్తున్నాడని ఆరోపించాడు. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఉత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటని చురకంటించాడు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పవన్ రెడ్డి డిమాండ్ చేశారు. లేనట్లయితే రాబోయే రోజుల్లో విద్యార్థులను కలుపుకొని బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించాడు. ఈ కార్యక్రమంలో మట్ట పవన్ రెడ్డి,గుత్తికొండ రాంబాబు, మురహరి గోపాల్,చల్ల జగన్ రెడ్డి,చదువు ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చల్లూరి రాహుల్ గెలుపు......



Indian Youth Congress

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| 8 | TL90701430801 | MARAPELLI | PRASHANTH | M | S | 756 | Vice President SC |
| 9 | TL90701488901 | CHALLURI | RAHUL | M | S | 3228 | President |
| 10 | TL90701825101 | CHITYALA | REVANTH | M | S | 122 | Gen Secy OPEN |
| 11 | TL90702027301 | NAVEEN | NAVEEN | M | S | 237 | Gen Secy |

**కరపత్రం హుజురాబాద్ డిసెంబర్ 4.......**

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలో గత రెండు నెలల కిందట రాష్ట్రవ్యాప్తంగా ప్రజాస్వామ్యబద్ధంగా యువజన కాంగ్రెస్ ఎన్నికలలో హుజరాబాద్ నియోజకవర్గ అధ్యక్షునిగా 28 మంది పోటీ చేయడం జరిగింది ఆ ఎన్నికలు ఫలితాలు యువజన కాంగ్రెస్ సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఈరోజు విడుదల చేయడం జరిగింది 3228 ఓట్లతో చల్లూరి రాహుల్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడిగా గెలుపొందడం జరిగింది. నా గెలుపుకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు కి,టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ కి నాయకులకు కార్యకర్తలకు, ఆ శ్రేయోభిలాషులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



# ప్రజా పాలన విజయోత్సవ సందర్భంగా మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ







- మహిళా సాధికారితే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం
- మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష్యం
- పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మైపాల్ రెడ్డి

**కరపత్రం దినపత్రిక సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం బొల్లారం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజా పాలన విజయోత్సవ వారోత్సవాలలో భాగంగా4 మహిళా స్వయం సహాయక గ్రూపులకు 50 లక్షల రూపాయల రుణాల చెక్కులను పంపిణీ చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అనంతరం పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సాధికారతనె దేయంగా ఆకాంక్షిస్తుందని, ప్రజా ప్రభుత్వమని బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ ప్రజల సంక్షేమం నిమిత్తం ప్రభుత్వం అడుగులు వేస్తుందని ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు హాజరైన మున్సిపల్ చైర్మన్ రోజా బాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, కౌన్సిలర్లు చంద్రారెడ్డి, తదితరులు.

# మొలంగూర్ లో ప్రభుత్వ భూములు ఆక్రమణ..

- ఎమ్మెల్సీ కోదండరామ్ కు వినతిపత్రం అందజేసిన గణేష్...
- సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాం...



**కరపత్రం శంకరపట్నం డిసెంబర్ 4**

మొలంగూర్ గ్రామంలో ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు అన్యాయం చేస్తున్నారని మొలంగూర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు మోరె గణేష్ ఎమ్మెల్సీ కోదండ రాముకు ప్రభుత్వ భూములను కాపాడాలని ఓ వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడారు. కరీంనగర్ జిల్లా, మానకొండూర్ నియోజకవర్గం, శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో 708 సర్వే నంబర్లు 15.32 ఎకరాలు, 378 సర్వే నంబర్లు 6.22 ప్రభుత్వ భూమిలో గత ప్రభుత్వములో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణం చేసి పేదలకు అందజేశారని, మిగిలి ఉన్న ప్రభుత్వ భూమిని కొంతమంది భూత్వాములు, కబ్జా చేసుకొని యదేచ్ఛగా సాగు చేసుకుని, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు తీరని అన్యాయం చేస్తున్నారని, మొలంగూర్ గ్రామంలో క్షేత్రస్థాయిలో అధికారులతో సర్వే నిర్వహించి ఆక్రమణకు గురైన భూమిని ప్రభుత్వము స్వాధీనం చేసుకొని ఇండ్లు లేని ఎస్సీ ఎస్టీ బీసీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేయుటకు అట్టి స్థలాన్ని కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, ఇందిరమ్మ కమిటీలో నిరుపేదల పేర్లను ఎంపిక చేసి పేదలకు తగిన న్యాయం చేయాలని, తెలంగాణ జన సమితి వ్యవస్థాపక వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను ఆయన నివాసంలో కలిసి ఓ వినతి పత్రాన్ని అందజేసినట్లు గణేష్ తెలిపారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ కోదండరాం.. మొలంగూర్ గ్రామంలో ఆక్రమణకు గురైన భూమిని ప్రభుత్వ అధికారుల తో క్షేత్రస్థాయి సర్వే నిర్వహించి, ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని గుర్తించి ఇండ్లు లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ నిరుపేదలకు గృహ నిర్మాణాల కోసం స్థలాన్ని కేటాయించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు గణేష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ నిరంకుశ పాలనలో ఛిద్రమౌతున్న పాలకుర్తి బతుకు చిత్రం

-బిజెపి ఛార్జ్ షీట్ ఆవిష్కరణ



**కరపత్రం (పాలకుర్తి ప్రతినిధి):**

కాంగ్రెస్ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి సకుటుంబ సపరివార నిరంకుశ కులతత్వ పాలనలో పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో పై బిజెపి విడుదల చేసిన ఛార్జ్ షీట్ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసెంబ్లీ లో మాట్లాడిన ప్రతి అంశం వారి వ్యక్తిగత లాభపేక్ష తప్పితే అభివృద్ధి పట్ల నిబద్ధత శూన్యం అన్నారు. ఇచ్చిన హామీలు చెన్నూర్ రిజర్వాయర్ నిర్మాణం, నూతన రేషన్ కార్డుల పెన్షన్ ల మంజూరి ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం తాగునీరు సదుపాయం కల్పన వంటి భూటకపు హామీలతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి అయిన పాలకుర్తి తొర్రూరు కేంద్రాలలో పడగల పెంపుదల వంటి అంశాల్లో మోసం,

నియోజకవర్గంలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సబ్ ట్రెజరర్ కార్యాలయము అలాగే నిరుద్యోగులకు స్కిల్ డెవలప్మెంట్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు, గ్రామీణాభివృద్ధికి ప్రతి గ్రామపంచాయతీ ఏటా 25 లక్షల కేటాయింపు, మినీ టెక్స్ టైల్స్ పార్క్ ఏర్పాటు వంటి అంశాలతో అధికారం లోకి వచ్చి నేటివరకు ఎలాంటి పనులకు ప్రతిపాదనలు పంపకపోవడం శోచనీయమని అన్నారు. ప్రశ్నించిన వారిని కేసులు పెట్టడం పరిపాటిగా మారిందని అన్నారు ఛార్జ్ షీట్ -1 తరువాత స్థానిక సమస్యలపై ఇదే ఉద్యమాన్ని కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్ , నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ జాయింట్ కన్వీనర్ సుంకరనేని కోటేశ్వర్,పాలకుర్తి, తొర్రూరు,కొడకండ్ల,రాయపర్తి,పెదవంగర మండలాల అధ్యక్షులు దుంపల సంపత్, పల్లె కుమార్,పులిగిల్ల ఉపేందర్, నూనె అనిల్,బొమ్మనబోయిన సుధాకర్, జిల్లా, మండల నాయకులు రచ్చ కుమార్,కమ్మగాని శ్రీకాంత్,కడుదుల నిరంజన్, వడ్లకొండ రవి, భాగాల నవీన్ రెడ్డి,ఎనగందుల శ్రవన్,కాగు నవీన్,ధరావత్ వనిత శ్రీనివాస్,కాసోజు సమ్మయ్య చారి,పబ్బ సంతోష్,పైండ్ల రాజేష్,దేవరాజ్, భాస్కరా చారి, నరసింహ చారి,సోమేశ్వర్, సంతోష్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య వర్ధంతి సభకు కదిలిన పాలకుర్తి ఆర్యవైశ్యులు



**కరపత్రం (పాలకుర్తి ప్రతినిధి)::**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు మాజీ గవర్నర్ కీ"శే" కొనిజేటి రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా హైదరాబాద్ హైటెక్స్ లో ఏర్పాటుచేసిన వర్ధంతి సభకు జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు డాక్టర్ ఆదేశాల మేరకు పాలకుర్తి మండల ఆర్యవైశ్యులు తరలి వెళ్లారు. ఇట్టి సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యులు హాజరు కానున్నట్లు పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చిదరజగదీష్ తెలిపారు. తరలి వెళ్లిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాకసత్యనారాయణ,మండల ప్రధాన కార్యదర్శి నాగమల్ల సోమేశ్వర్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్, యువజన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు బోనగిరి రంగయ్య, మహిళా ఆర్యవైశ్య సంఘం జిల్లా కోశాధికారి తమ్మి స్రవంతి, నంగునూరి రవీందర్, అల్లాడి వెంకటేశ్వర్లు, బిజ్జాల సోమనాథం, అనంతుల వెంకటేశ్వర్లు,మారం రవికుమార్,తమ్మి రాంబాబు,మాదంశెట్టి భాస్కర్,బోనగిరి సాగర్, గజ్జి బాబురావు, కొండ సునీల్, మాశెట్టి శ్రీనివాస్, గజ్జి శ్రీనివాస్, వనమాల శ్రీనివాస్, బోనగిరి భాస్కర్, నవిలి పూరి, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, మాధవిశెట్టి వెంకన్న, గబ్బెట వెంకన్న, రావికంటి ప్రశాంత్, నవిలిపురి రాజు,మరియు మండలంలోని అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, ముఖ్య నాయకులు ఉన్నారు.

# ప్రజాదర్బర్ కు తరలి వెళ్లిన కౌలు రైతులు.....

**కరపత్రం జమ్మికుంట డిసెంబర్ 4.....**

హైదరాబాద్ ఇందిర పార్క దగ్గర సంయుక్త కిసాన్ మోర్చ ఆద్వర్యం లో నిర్వహిస్తున్న కౌలు రైతుల ప్రజా దర్భర్ కు హాజరు అయినారు. జమ్మికుంట మండలం నుండి పాపక్కపల్లి గ్రామము నుండి 10 మంది పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలం సిరిసేడు గ్రామము నుండి 10 మంది కౌలు రైతులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ అదికారం లోకి వచ్చి సంవత్సరం గడిచిన కౌలు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదు. దాన్ని నిరసిస్తూ ఇందిరా పార్క వద్ద ప్రజాదర్భర్, దర్నా లో పాల్గొన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా లో బాగస్వామ్య సంస్థ రైతు స్వరాజ్య వేదిక ఆద్వర్యంలో ఈ ప్రాంత కౌలు రైతులు పాల్గొన్నారు. కౌలు రైతుల కొఆర్డినేషన్ కమ్మిటి ముక్కఐలయ్య,సామ్రాజ్యం,కన్నూరి సదానందం,రాచపల్లి సమ్మయ్య , రామకృష్ణ, కౌలు రైతులు పాపక్కపల్లి నుండి సకర్మ వెంకటేష్,శుద్దుల రమేష్ ,మెరగు శ్రీనివాస్,గట్టయ్య ,మహేష్,అంజి, ఐలయ్య, మధుకర్, సిరిసేడు నుండి,కొత్తపల్లి మొగిలి, రుద్ర రాములు, మహంకాళి సంపత్ , మహంకాళి రాజయ్య,కొమురయ్య, మల్లయ్య,అలెటి రమేష్ , నాగంపేట్ నుండి కుమారస్వామి, మొగిలి పాల్గొన్నారు.